GMR AERO TECHNIC

# జీఎంఆర్ ఏరో టెక్నిక్ మరియు బోయింగ్ డిఫెన్స్ ఇండియా మధ్య పీ-8ఐ ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ కోసం చారిత్రాత్మక ఒప్పందం

## భారతదేశాన్ని గ్లోబల్ డిఫెన్స్ ఎంఆర్ఓ హబ్‌గా తీర్చిదిద్దే దీర్ఘకాలిక దృష్టికి అనుగుణంగా, ఫ్రంట్‌లైన్ రక్షణ విమాన వేదికకు వ్యూహాత్మక భాగస్వామ్యం

14 మే2026, హైదరాబాద్: భారతదేశంలోని ప్రముఖ విమాన నిర్వహణ, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ (ఎంఆర్ఓ) సేవల సంస్థ అయిన జీఎంఆర్ ఏరో టెక్నిక్ (జీఏటీ), బోయింగ్ డిఫెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బీడీఐపీఎల్) తో కలిసి పీ-8ఐ సముద్ర పర్యవేక్షణ విమానాల కోసం ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ చెక్స్ నిర్వహించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ ఒప్పందం ప్రకారం, హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్ ఎస్ఈజెడ్‌లో ఉన్న అత్యాధునిక ఎంఆర్ఓ సౌకర్యంలో బోయింగ్ పీ-8ఐ విమానాలకు ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ చెక్స్ నిర్వహించనున్నారు ఈ . నిర్వహణలో నిర్మాణాత్మక అప్‌గ్రేడ్లు, సమగ్ర తనిఖీలు, పెయింటింగ్ మరియు సిస్టమ్ అప్‌గ్రేడ్లు ఉంటాయి . ఇవన్నీ బోయింగ్ మరియు రక్షణ విమానయాన నిర్వహణ ప్రమాణాలకు పూర్తిగా అనుగుణంగా .చేపట్టబడతాయి

***ఈ భాగస్వామ్యంపై జీఎంఆర్ ఏరో టెక్నిక్ అధ్యక్షుడు అశోక్ గోపీనాథ్ మాట్లాడుతూ,*** *"జీఎంఆర్ ఏరో టెక్నిక్‌కు ఇది ఒక కీలక మైలురాయి. ప్రయాణికుల విమానాలను ఫ్రైయిటర్ విమానాలుగా మార్పిడి చేయడం వంటి విజయవంతమైన భాగస్వామ్యాలతో ప్రారంభమైన బోయింగ్‌తో మా దీర్ఘకాలిక సంబంధాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది. ఫ్రంట్‌లైన్ రక్షణ విమాన వేదికకు మద్దతు ఇస్తున్న మా తొలి ప్రధాన భాగస్వామ్యంగా ఇది నిలుస్తోంది. మా సాంకేతిక సామర్థ్యాలు మరియు అత్యున్నత నైపుణ్యం కలిగిన సిబ్బందిపై ఉన్న విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తోంది. ఈ ఒప్పందం భారతదేశాన్ని గ్లోబల్ డిఫెన్స్ ఎంఆర్ఓ హబ్‌గా తీర్చిదిద్దే మా దీర్ఘకాలిక దృష్టిని మరింత బలపరుస్తోంది. అలాగే, క్లిష్టమైన సైనిక విమాన నిర్వహణ పరిష్కారాల్లో జీఎంఆర్ ఏరో టెక్నిక్‌ను విశ్వసనీయ భాగస్వామిగా నిలబెడుతుంది," అని తెలిపారు.*

*"బలమైన నిర్వహణ భాగస్వామ్యాల ద్వారా మా వినియోగదారుల మిషన్ సిద్ధతకు మద్దతు ఇవ్వడం బోయింగ్‌కు అత్యంత ముఖ్యమైన అంశం-పీ .8ఐ విమానాల కోసం ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ చెక్స్ నిర్వహణలో జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో మా భాగస్వామ్యం, భారతదేశ ఎంఆర్ఓ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలన్న మా నిబద్ధతను ప్రతిబింబిస్తోంది,"* ***అని బోయింగ్ డిఫెన్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ జోషి తెలిపారు.*** *"దేశీయ ఏరోస్పేస్ మరియు రక్షణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై మా దీర్ఘకాలిక దృష్టిని ఈ భాగస్వామ్యం మరింత బలోపేతం చేస్తోందిసేవలు ., నిర్వహణ, తయారీ, పరిశోధన మరియు అభివృద్ధి, ప్రతిభా వికాసం వంటి రంగాల్లో భారతదేశంలో మా పెట్టుబడులను ఇది మరింత విస్తరిస్తోందిజీఎంఆర్ ఏరో టెక్నిక్ వంటి పరిశ్రమ భాగస్వాములతో కలిసి పనిచేస్తూ ., దేశంలోని ఎంఆర్ఓ*

*వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్తుకు స్వయం సమృద్ధి కలిగిన బలమైన ఎకోసిస్టమ్‌ను నిర్మించేందుకు మేము కట్టుబడి ఉన్నాం," అని ఆయన పేర్కొన్నారు.*

బోయింగ్ పీ-8ఐ ఒక దీర్ఘ శ్రేణి సముద్ర పర్యవేక్షణ మరియు రీకానైసెన్స్ విమానం. ఇది యాంటీ సబ్‌మరైన్ వార్‌ఫేర్, యాంటీ సర్ఫేస్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్ మరియు రీకానైసెన్స్ మిషన్ల కోసం రూపొందించబడింది. భారత నౌకాదళానికి ఇది కీలక ఆస్తిగా ఉండి, భారత సముద్ర భద్రతను కాపాడటంలో మరియు మిషన్ సిద్ధతను నిర్ధారించడంలో అత్యాధునిక సామర్థ్యాలను అందిస్తోంది. ప్రస్తుతం భారత నౌకాదళం 12 పీ-8ఐ విమానాలను నిర్వహిస్తోంది. ఇవి తమిళనాడులోని ఐఎన్ఎస్ రాజాలి మరియు గోవాలోని ఐఎన్ఎస్ హంసా స్థావరాల్లోని స్క్వాడ్రన్‌లలో వినియోగంలో ఉన్నాయి.

**About GMR Aero Technic:**

GMR Aero Technic, a division of GMR Air Cargo and Aerospace Engineering Ltd, is India's largest third-party MRO service provider. The company offers base maintenance for narrow body aircraft, specialized services such as structural repairs, avionics upgrades, component repairs and aircraft painting. It also provides line maintenance services in 14 airports in India and 1 in Nepal, serving a total of 50+ customers/airlines. This is approved by nearly 30 global regulators, including EASA, FAA, DGCA, and DGAQA. The GMR School of Aviation, approved by both DGCA and EASA, offers Aircraft Maintenance Engineering licenses and corporate training programs. It is set to serve as a Centre of Excellence for the aerospace industry, producing industry-ready engineers and technicians.

For further details, please contact:


**Sangeetha CR**
Head - Corporate Communications (GHIAL)
Email: Sangeetha.CR@gmrgroup.in
Phone: 040 67395630

**Aditi Basak**
Lead – PR & Communications (GHIAL)
Email: Aditi.Basak@gmrgroup.in
M: 9830568840

**Akshay Pawar**
AM – PR& Communications (GHIAL)
Email : akshay.pawar@gmrgroup.in
M: 7416874744